www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -270 ఆదివారం 15 డిసెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## రాజ్యాంగ ఔన్నత్యాన్ని దెబ్బతీసేందుకు

# కాంగ్రెస్ ప్రయత్నించింది

రాజ్యాంగ నిర్మాతల కృషిని మట్టిపాలు చేసేందుకే కాంగ్రెస్


మన రాజ్యాంగం ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందన్న ప్రధాని

ఈ దేశాన్ని ఒక కుటుంబం 55 ఏళ్లు పాలించిందన్న మోదీ

ఆ కుటుంబం రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకు ప్రయత్నించిందని విమర్శ

**న్యూఢిల్లీ** డిసెంబర్ 14ప్రజా వినికిడి:
మన రాజ్యాంగ ఔన్నత్యాన్ని దెబ్బతీసేందుకు, రాజ్యాంగ నిర్మాతల కృషిని మట్టిపాలు చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. భిన్నత్వంలో ఏకత్వం అనే భావనను ఆ పార్టీ అర్థం చేసుకోలేదన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తైన సందర్భంగా లోక్ సభలో నిర్వహించిన ప్రత్యేక చర్చలో మోదీ మాట్లాడారు. మన రాజ్యాంగం ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు.రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకు కాంగ్రెస్ ఎన్నో విధాలుగా ప్రయత్నించిందని విమర్శించారు

మిగతాది 2లో...



## గురుకులాలు అంటే బహుముఖ

# ప్రతిభకు కేంద్రాలు

- చిత్తశుద్ధితో గురుకులాల ప్రక్షాళన
- గురుకులాల ప్రక్షాళన కోసం ప్రభుత్వం సిద్ధం
- ప్రతి నెల 10లోపు విద్యా సంస్థలకు నిధులు
- ఇటీవలే గురుకులాల డైట్ ఛార్జీలు పెంచాం
- గురుకులాల బాటను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం
- గురుకుల పాఠశాలను సందర్శించిన సీఎం
- గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ ప్రారంభం



హైదరాబాద్‌డిసెంబర్ 14ప్రజా వినికిడి:
ఇటీవలే గురుకులాల డైట్ ఛార్జీలు పెంచాం. గురుకులాల బాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం. ప్రైవేటు స్కూళ్ల విద్యార్థులు గురుకులాల విద్యార్థుల కంటే ఎక్కువనే భావన ఉంది. గురుకులాలు అంటే బహుముఖ ప్రతిభకు కేంద్రాలు అనే గుర్తింపు తీసుకురావాలి. గురుకులాల వ్యవస్థను పీవీ నరసింహారావు హయాంలో తీసుకొచ్చారు. టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం ఒకప్పటి గురుకుల విద్యార్థే. మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి కూడా గురుకులాల విద్యార్థే. గురుకులాల విద్యార్థులు ఎందరో ఉన్నతస్థాయికి వెళ్లారు.' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చిలుకూరులో గురుకుల పాఠశాలను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. అనంతరం గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ ను ప్రారంభించారు.

మిగతా 2లో.

## ఆ ఘటన పూర్తిగా యాక్సిడెంటల్..



2లో.

బాధిత ఫ్యామిలీకి అండగా ఉంటాం: అల్లు అర్జున్

సంధ్య థియేటర్ ఘటనలో తన ప్రమేయం లేదన్న అల్లు అర్జున్

ఒకరు చనిపోవడం దురదృష్టకరమన్న ఐకాన్ స్టార్

అండగా నిలిచిన అభిమానులు, మీడియాకు కృతజ్ఞతలు తెలిపిన బన్నీ

## నేటి నుంచి గ్రూపు-2 పరీక్షలు

1,368 కేంద్రాల్లో ఓఎంఆర్ పద్ధతిలో పరీక్షలు


783 గ్రూప్- 2 పోస్టుల భర్తీకి నేడు, రేపు పరీక్షలు

ప్రతి ఒక్కరికీ బయోమెట్రిక్ తప్పనిసరి

ఫలితాలు వేగంగా ఇస్తాం: టిజిపిఎస్‌సి ఛైర్మన్ బుర్రా వెంకటేశం

హైదరాబాద్:డిసెంబర్ 14ప్రజా వినికిడి:
రాష్ట్రంలో గ్రూప్ -2 పరీక్షలు ఆదివారం నుంచి మొదలు కానున్నాయి. రాష్ట్రంలోని 783 గ్రూప్ -2 పోస్టుల భర్తీకి ఈ నెల 15, 16వ తేదీలలో పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. 1,368 పరీక్ష కేంద్రాలను రాష్ట్రవ్యాప్తంగా సిద్ధం చేశారు

మిగతాది 2లో...



## రైతుల 'ఢిల్లీ ఛలో'

.. మరోసారి ర్యాలీ నిలిపివేత

శంభు సరిహద్దులో మరోసారి ఉద్రిక్త వాతావరణం

రైతుల 'ఢిల్లీ ఛలో'ను అడ్డుకున్న భద్రతా సిబ్బంది

రైతులను చెదరగొట్టేందుకు బాష్పవాయు ప్రయోగం

2లో.




## త్వరలో 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ

డిప్యూటీ సీఎం తీపి కబురు



హైదరాబాద్, డిసెంబర్ 14ప్రజా వినికిడి:
నిరుద్యోగులకు తెలంగాణ డిప్యూటీ సీఎం, మంత్రి మల్లు భట్టి విక్రమార్క తీపి కబురు చెప్పారు. త్వరలోనే 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ వేస్తామని భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈరోజు రాష్ట్రవ్యాప్త ఒకరోజు హాస్టల్ తనిఖీ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం, మధిర, బోనకల్‌లోని సంక్షేమ, గురుకుల పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంక్షేమ వసతి గృహాల్లో కొత్త మెనూను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. 10 సంవత్సరాలుగా మెస్, 16 సంవత్సరాలుగా కాస్మోటిక్స్ ఛార్జీలలో పెరుగుదల లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామన్నారు. అలాగే త్వరలో 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్నారు.

## ఎస్సీ వర్గీకరణ విషయంలో

# ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

గ్లోబల్ మాదిగ డే కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

దేశానికే ఆదర్శంగా కులగణన

98 శాతం కులగణన పూర్తి

ప్రభుత్వం ఇస్తున్న గ్యారెంటీలు పేదలకే అందుతున్నాయ్

అమ్మలా ఉండే తెలంగాణ తల్లినే తెచ్చుకున్నాం

రైతాంగ పోరాటంలో తెగువ చూపిన దొడ్డి కొమురయ్య

కురుమ భవన ప్రారంభ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

ఎట్టిపరిస్థితుల్లో ఎస్సీ కులాలకు అన్యాయం చేయను

అందరికీ న్యాయం చేసే బాధ్యత నాదే



## ప్రజలకు మతస్వేచ్ఛ ఉందని ఆర్టికల్ 26 చెబుతోంది

ప్రధాని మోదీపై అసదుద్దీన్ ఆగ్రహం

రాజ్యాంగంలోని ఆర్టికల్ 26 చదవాలని ప్రధానికి సూచన



హైదరాబాద్, డిసెంబర్ 14ప్రజా వినికిడి: దేశ ప్రజలకు మతస్వేచ్ఛ ఉందని ఆర్టికల్ 26 చెబుతోందని, మతపరమైన, స్వచ్ఛంద సేవా కార్యకలాపాల కోసం సంస్థలను ఏర్పాటు చేసే స్వేచ్ఛను ఈ ఆర్టికల్ దేశ ప్రజలకు ఇచ్చిందని హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. కానీ ప్రధాని మోదీ మాత్రం వక్ఫ్ బోర్డుతో రాజ్యాంగానికి సంబంధం లేదని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఇలాంటి వ్యాఖ్యలు చేసేముందు ఒకసారి రాజ్యాంగంలోని ఆర్టికల్ 26ను చదువుకోవాలని సూచించారు. ఇంతకీ ప్రధానికి రాజ్యాంగ పాఠాలు చెబుతోంది ఎవరో చెప్పాలని ఎద్దేవా చేశారు. బలముంది కదా అని వక్ఫ్ ఆస్తులను బలప్రయోగంతో దోచేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ భుజానికి ఎత్తుకున్న జాతీయవాదమనేది సాంస్కృతికపరమైది కాదని... అది మతపరమైనదన్నారు. మసీదుల వ్యవహారాన్ని తెరపైకి తెచ్చి... మూకదాడుల ద్వారా దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు. మైనార్టీలు అధికారాన్ని కలిగి ఉండడాన్ని ఎవరూ ఇష్టపడడం లేదని వాపోయారు.

## తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడేందుకు

# మరో పోరాటం: కెటిఆర్

ప్రముఖ కవి నందిని సిధారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కెటిఆర్

తెలంగాణ అస్తిత్వ పరిరక్షణలో సిధారెడ్డి చూపిన నిబద్ధత, తెగువతెలంగాణ చరిత్రలో చిరకాలం నిలిచి ఉంటుందని వ్యాఖ్య



హైదరాబాద్:డిసెంబర్ 14ప్రజా వినికిడి:
ప్రముఖ కవి, రయయిత నందిని సిధారెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వజూపిన రూ. 1 కోటి నగదు పారితోషికం, ప్లాట్‌ను తిరస్కరించడం తెలంగాణ అస్థిత్వ పరిరక్షణలో ఒక మైలురాయిగా నిలుస్తుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారరావు పేర్కొన్నారు. తెలంగాణ అస్తిత్వ పరిరక్షణలో సిధారెడ్డి చూపిన నిబద్ధత, తెగువ తెలంగాణ చరిత్రలో చిరకాలం నిలిచి ఉంటుందని వ్యాఖ్యానించారు. తెలంగాణ కోసం కోటి రూపాయాలను, ప్లాట్‌ను తిరస్కరించిన సిధారెడ్డి నిర్ణయంపై కెటిఆర్ ప్రశంసలు కురిపించారు.

మిగతాది 2లో...

# రైతుల 'ఢిల్లీ ఛలో'

## .. మరోసారి ర్యాలీ నిలిపివేత

న్యూఢిల్లీ డిసెంబర్ 14ప్రజా వినికిడి:
కనీస మద్దతు ధరకు చట్టబద్ధతతో పాటు పలు డిమాండ్ల సాధనే లక్ష్యంగా రైతులు శనివారం పునఃప్రారంభించిన 'ఛలో ఢిల్లీ' ర్యాలీలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. రైతుల పాదయాత్రను భద్రతా సిబ్బంది అనుమతించలేదు. హర్యానా-పంజాబ్ సరిహద్దులో రైతులను చెదరగొట్టేందుకు హర్యానా పోలీసులు టియర్ గ్యాస్, వాటర్ ఫిరంగులను ప్రయోగించారు. ఈ పాదయాత్రలో 101 మంది రైతులు పాల్గొనగా దాదాపు 10 మంది రైతులు గాయపడ్డారు. దీంతో మరోసారి 'ఛలో ఢిల్లీ' యాత్రను నిలిపివేస్తూ రైతులు నిర్ణయించుకున్నారు.కాగా, కాంగ్రెస్ నేత, మాజీ రెజ్లర్ బజరంగ్ పునియా శంభు సరిహద్దులో రైతులను కలిసి మాట్లాడారు. రైతులను అడ్డుకోవడం లేదని చెబుతూనే బాష్పవాయువు ప్రయోగిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. శంభు సరిహద్దును పాకిస్థాన్ సరిహద్దులా వ్యవహరిస్తున్నారని, రైతు నేతలు ఢిల్లీ వెళ్లి నిరసన తెలిపేందుకు అనుమతి తీసుకోవాలా అని ప్రశ్నించారు.
డిసెంబరు 6న రైతులు 'ఛలో ఢిల్లీ' నిరసన ర్యాలీ మొదలుపెట్టారు. అయితే శంభు సరిహద్దులో పోలీసులు అడ్డుకుంటున్నారు. డిసెంబరు 6, 8 తేదీలలో కూడా రైతులను భద్రతా సిబ్బంది అనుమతించలేదు. దీంతో ఇవాళ మరోసారి ప్రయత్నించారు.

# గురుకులాలు అంటే బహుముఖ ప్రతిభకు కేంద్రాలు

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్?ను ప్రారంభించారు. ప్రైవేట్ స్కూళు వచ్చాక కొంతవరకు గురుకులాల ప్రభావం తగ్గిందని సీఎం అన్నారు. గురుకులాల ప్రక్షాళన కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పదేళ్లుగా బీఆర్ ఎస్ సర్కారు డైట్ ఛార్జీలు పెంచలేదని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక గురుకులాల డైట్ ఛార్జీలు పెంచామని పేర్కొన్నారు. 40 శాతం డైట్ ఛార్జీలు, 200 శాతం కాస్మోటిక్ ఛార్జీలు పెంచడం చరిత్ర అని సీఎం అన్నారు. 16 ఏళ్లలో ఒక్కసారైనా కాస్మోటిక్ ఛార్జీలు పెంచలేదని మండిపడ్డారు. పారు. డైట్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామన్నారు. విద్యార్థులపై పెడుతున్న పెట్టుబడి ఖర్చు కాదని, భవిష్యత్తులో పునర్ నిర్మాణం కోసం పెట్టే ఖర్చు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. గురుకులాల్లో మార్పులు తీసుకు వస్తున్నామని, ఇక్కడి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని సీఎం తెలిపారు. "ఆర్థిక ఇబ్బందుల వల్ల పిల్లలను హాస్టళ్లలో పెడుతున్నారు. మనల్ని నమ్మి తల్లిదండ్రులు పిల్లలను గురుకులాల్లో పెడుతున్నారు. విద్యార్థుల మృతిపై మనం ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం, సిబ్బందిపై ఉంది. గతంలో డైట్ విషయంలో బిల్లులు రాలేదని నాణ్యత తగ్గిస్తున్నామని చర్చలు వస్తున్నాయి. ప్రతి నెల 10లోపు గ్రీన్ ఛానల్ ద్వారా అన్ని విద్యాసంస్థలకు సంబంధించిన నిధులు వస్తాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో ఉచితంగా కరెంట్ ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చాం. ప్రతి రోజు అధికారులు డైట్ తిని, నాణ్యత చూడాలని సూచించామన్నారు. 75 ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఐటీఐల్లో చేరితే కచ్చితంగా ఉద్యోగం వస్తుందని అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. రంగారెడ్డి జిల్లాలోనే యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీ ఉందని గుర్తు చేశారు. స్కిల్స్ వర్సిటీ దేశానికే ఆదర్శమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. చిన్నారులతో సీఎం రేవంత్ రెడ్డి కాసేపు ముచ్చటించి, మధ్యాహ్న భోజనం వారితో కలిసి చేశారు.

# తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడేందుకు మరో పోరాటం: కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ సాహితీ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన కవి, రచయిత నందిని సిధారెడ్డిని అల్వాల్‌లోని నివాసంలో బుధవారం కెటిఆర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కెటిఆర్, సిధారెడ్డి ఉద్యమకాల స్మృతులను నెమరు వేసుకున్నారు.ఈ సమావేశంలో తెలంగాణపై ప్రస్తుతం జరుగుతున్న అస్థిత్వ దాడులపై చర్చ జరగింది. ప్రభుత్వమే తెలంగాణ అస్థిత్వంపైన కుట్రలు చేస్తున్న ఈ తరుణంలో తెలంగాణ సమాజానికి నందిని సిధారెడ్డి గట్టి సందేశం పంపారని ఈ సందర్భంగా కెటిఆర్ పేర్కొన్నారు. తెలంగాణ బిడ్డలు తమ అస్థిత్వాన్ని కాపాడుకోవడానికి ఎన్ని త్యాగాలకైనా వెనకాడరని, సిధారెడ్డి ఈ ధైర్యవంతమైన నిర్ణయం సమాజానికి గొప్ప సందేశం ఇచ్చిందని అన్నారు.ఇప్పుడు ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండి తమ హక్కులను రక్షించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ సమాజం మరోసారి ఐక్యంగా పోరాడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడడంలో కవులు, కళాకారులు ఎప్పుడూ ముందుంటారని చెప్పారు. నందిని సిధారెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడిన కెటిఆర్, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నందిని సిద్ధారెడ్డి తాను రాసిన కొన్ని పుస్తకాలను కెటిఅర్‌కు అందజేశారు. ఈ సమావేశంలో ఎంఎల్ఎ మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంఎల్‌సి దేశపతి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు బాల్క సుమన్, దేవి ప్రసాద్, దాసోజు శ్రవణ్ పాల్గొన్నారు.

# ఆ ఘటన పూర్తిగా యాక్సిడెంటల్.. బాధిత ఫ్యామిలీకి అండగా ఉంటాం: అల్లు అర్జున్




హైదరాబాద్:డిసెంబర్ 14ప్రజా వినికిడి:
సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన యాక్సిడెంటల్‌గా జరిగిందని ప్రెస్‌మీట్‌లో అల్లు అర్జున్ చెప్పారు. బాధిత కుటుంబానికి మరోసారి క్షమాపణలు చెప్పడంతో పాటు వారికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. గడిచిన 20 ఏళ్లలో 30 సార్లు అదే థియేటర్‌కి వెళ్లి సినిమా చూశానని, ఎప్పుడూ ఇలాంటి ఘటన జరగలేదన్నారు. ఒకరు చనిపోవడం దురదృష్టకరం అని, దానికి తాను చింతిస్తున్నానన్నారు. అనుకోకుండా జరిగిన ఈ ఘటనలో తన ప్రమేయం ఏమీ లేదన్నారు. కుటుంబంతో కలిసి తాను థియేటర్‌లో సినిమా చూస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుందని ఆయన తెలిపారు. త్వరలోనే బాధిత కుటుంబాన్ని కలుస్తానన్నారు. ప్రస్తుతం కేసు కోర్టులో ఉంది కనుక దీనిపై మాట్లాడలేనని బన్నీ అన్నారు. ఇక అరెస్ట్ సమయంలో తనకు అండగా నిలిచిన అభిమానులు, మీడియాకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అటు తన అరెస్టు వెనక కుట్ర ఉందన్న ప్రచారంపై బన్నీ స్పందించలేదు. అలాగే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కామెంట్లపైనా కూడా ఆయన సమాధానం ఇవ్వకుండా చిరునవ్వుతో వెళ్లిపోయారు.

# రాజ్యాంగ ఔన్నత్యాన్ని దెబ్బతీసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించింది

(మొదటి పేజీ తరువాయి)

. రాజ్యాంక శక్తి, ప్రజల ఆశీర్వాదం తమకు ఉన్నాయన్నారు. తమ పరిపాలనను చూసి ప్రజలు తమకు వరుసగా అవకాశాలు ఇస్తున్నారని తెలిపారు. ఎన్ని కష్టాలు వచ్చినా రాజ్యాంగ పరిరక్షణకు అండగా ఉంటామన్నారు. ఈ దేశాన్ని ఒక కుటుంబం 55 ఏళ్లు పాలించిందని, ఆ కుటుంబమే ఈ దేశానికి ఎన్నో విధాలుగా నష్టం చేసిందన్నారు. రాజ్యాంగ మార్పుపై రాష్ట్రాల సీఎంలకు నెహ్రూ లేఖ రాశారని పేర్కొన్నారు. ఆయన తప్పు చేస్తున్నాడని బాబూ రాజేంద్ర ప్రసాద్ చెప్పారని వెల్లడించారు.
కాంగ్రెస్ నేతలు రాజ్యాంగానికి 75 సార్లు సవరణలు చేశారని మోదీ అన్నారు. ఎమర్జెన్సీ విధించి ప్రజల హక్కులను కాలరాశారని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది మందిని జైళ్లకు పంపించారని, కోర్టుల నోరు, పత్రికల గొంతు నొక్కేశారన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదోన్నతిని కూడా అడ్డుకున్నారని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం



అనేక కుట్రలు చేశారని ధ్వజమెత్తారు. సోనియా గాంధీ కీలక నిర్ణయాలు తీసుకునేవారని మాజీ ప్రధాని మన్మోహన్ అన్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనకు ఈ వ్యాఖ్యలే నిదర్శనమన్నారు.

### అభివృద్ధిలో మహిళలది కీలక పాత్ర

మన దేశ అభివృద్ధిలో మహిళలది కీలక పాత్ర అన్నారు. మహిళలకు అన్ని రంగాల్లోనూ ప్రాధాన్యత దక్కాలన్నారు. మన రాజ్యాంగం మహిళలకు అన్ని విధాలుగా అండగా నిలిచిందని తెలిపారు. ఈ దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చాలన్నారు. ప్రజల మధ్య ఐకమత్యం దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. భిన్నత్వంలో ఏకత్వమే మన దేశ గొప్ప విధానమని ప్రధాని అన్నారు. కొంతమంది స్వార్థపరుల వల్ల స్వాతంత్ర్యం వచ్చాక మనం అనేక కష్టాలు పడ్డామన్నారు.
బానిసత్వంలో ఉన్నవాళ్లు మన దేశ అభివృద్ధికి ఆటంకం కలిగించారని ఆరోపించారు. దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు విషబీజాలు నాటారని విమర్శించారు. పేదలు ఉపాధిని వెతుక్కుంటూ వివిధ ప్రాంతాలకు వెళ్తారని అందుకే వన్ నేషన్ వన్ రేషన్ కార్డు విధానాన్ని తీసుకొచ్చామన్నారు. మన రాజ్యాంగం అన్ని భాషలను గౌరవించిందన్నారు. రాష్ట్రాల మాతృభాషల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. మాతృభాషలో చదివిన పిల్లల్లో సమగ్ర వికాసం ఏర్పడుతుందన్నారు.

# నేటి నుంచి గ్రూపు-2 పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ పోస్టుల భర్తీ కోసం 29 డిసెంబర్ 2022న ప్రకటన విడుదల కాగా, 5,51,943 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. గతంలో కొన్ని సాంకేతిక కారణాలతో పరీక్షలు వాయిదా పడినా ఈసారి నిర్దిష్ట తేదీల్లో నిర్వహిస్తున్నారు. పరీక్షలు మొత్తం నాలుగు పేపర్లుగా ఉంటాయి. ప్రతి పేపర్ 150 మార్కులకు, మొత్తం 600 మార్కులకు పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రశ్నాపత్రాలు ఇంగ్లీష్/తెలుగు, ఇంగ్లీష్/ఉర్దూ మీడియంలో ఉంటాయి.
గ్రూప్ 2 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని టిజిపిఎస్‌సి చైర్మన్ బుర్రా వెంకటేశం పేర్కొన్నారు. అభ్యర్థులు హాల్ టికెల్, ఒరిజినల్ గుర్తింపు కార్డుతో హాజరు కావాలని సూచించారు. అభ్యర్థులు ఒక రోజు ముందుగానే పరీక్ష కేంద్రాలను పరిశీలించుకోవాలని సూచించారు.పరీక్షా కేంద్రంలో బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి అని పేర్కొన్నారు.బయోమెట్రిక్ నమోదు కాని అభ్యర్థుల ఓఎంఆర్ పత్రాలను మూల్యాంకనం చేయబోమని స్పష్టం చేశారు. టిజిపిఎస్‌సి కార్యాలయంలో చైర్మన్ బుర్రా వెంకటేశం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు పకడ్బంధీ ఏర్పాట్లు చేశామని తెలిపారు. గ్రూప్ 2 పరీక్షలు ఇప్పటికే నాలుగుసార్లు గ్రూప్ 2 పరీక్ష వాయిదా పడిందని, ఈసారి ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. 5,51,847 మంది విద్యార్థులు గ్రూప్ 2 కోసం దరఖాస్తు చేసుకున్నారని, పరీక్షల నిర్వహణకు 1,368 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. 58 రీజనల్ కో అర్డినేటర్లను నియమించామని చెప్పారు. పరీక్ష కోసం 65 వేల మంది సిబ్బంది వివిధ పనుల్లో నిమగ్నమయ్యారని వివరించారు. శనివారం మధ్యాహ్నం వరకు 75 శాతం అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారని అన్నారు.గ్రూప్ పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 గంటల వరకు జరుగుతాయని చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందు గేట్లను మూసివేస్తామని వెల్లడించారు. పరీక్షల నిర్వహణకు గత పది రోజులుగా అన్ని అంశాలను సమీక్షించామని చెప్పారు. పరీక్షలు సిసి కెమెరాల పర్యవేక్షణలో జరుగుతాయని.. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై నమ్మకం ఉంచి అభ్యర్థులు తమ ప్రతిభను నమ్ముకుని పరీక్షలు రాయాలని పేర్కొన్నారు. అభ్యర్థులు ఎలాంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోవద్దని, మెరిట్ ఉన్న వారిని ఎవరూ ఆపలేరని అన్నారు. అభ్యర్థులు ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు. ప్రశ్నా పత్రాలకు సంబంధించి 58 స్టోరేజ్ పాయింట్లు పెట్టామని వెల్లడించారు. ఓంఎఆర్ షీట్ విషయంలో అభ్యర్థులు జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.రాష్ట్రంలో 2015లో గ్రూప్ 2 నోటిఫికేషన్ విడుదలైతే 2019 వరకు నియామక ప్రక్రియ పూర్తి కాలేదని చైర్మన్ బుర్రా వెంకటేశం అన్నారు.ఈ సారి వేగంగా ఫలితాలు ఇస్తామని ప్రకటించారు. వీలైనంత త్వరగా ఫలితాలను ఇస్తామని స్పష్టం చేశారు. గ్రూప్ 1 ఫలితాలు మార్చి వరకు ప్రకటిస్తామని తెలిపారు. ఇక నుంచి ఫలితాల వెల్లడిలో జాప్యం జరుగకుండా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.హాల్‌టికెట్‌తో పాటు ప్రభుత్వం జారీచేసిన ఫొటో ఐడీ కార్డును అభ్యర్థులు తీసుకురావాలని టిజిపిఎస్‌సి తెలిపింది. హాల్‌టికెట్‌లో ఫొటో సరిగా లేకపోతే అభ్యర్థి మూడు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపాల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షాహాల్‌లో ఇన్విజిలేటర్‌కు అప్పగించాల్సి ఉంటుంది. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్లు, సెల్‌ఫోన్, పెన్‌డ్రైవ్, బ్లూటూత్ డివైసెస్, జువెల్లరీ, సెల్‌ఫోన్ ఎలక్ట్రానిక్ గాడ్జెట్ తదితర సామగ్రి అనుమతించరు. చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని, షూస్ వేసుకోవద్దని కమిషన్ సూచించింది. బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ అనుమతించరు.
బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ టాటూ వంటివి పెట్టుకోవదని టిజిపిఎస్‌సి సూచించింది. ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్‌టికెట్‌పై సంతకం పెట్టాల్సి ఉంటుంది. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి నిర్దేశిత సమయానికంటే గంట ముందే చేరుకోవాలి. మోడల్ ఓఎంఆర్ షీట్లను వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని సరిగ్గా బబుల్స్ చేయడం ప్రాక్టీస్ చేయాలి. ఓఎంఆర్ షీట్‌ను సరిగా చెక్ చేసుకోవాలి. పరీక్ష ముగిసే వరకు అభ్యర్థులు పరీక్షా హాల్‌ను విడిచి వెళ్లవద్దు. టిజిపిఎస్‌సి నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించింది. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. జిరాక్స్, ఇంటర్నెట్ షాపులు మూసి వేస్తారు.

# ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

హైదరాబాద్:డిసెంబర్ 14ప్రజా వినికిడి:
కాంగ్రెస్? ప్రభుత్వం ఇస్తున్న గ్యారెంటీలు పేదలకే అందుతున్నాయని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. అమ్మలా ఉండే తెలంగాణ తల్లినే తెచ్చుకున్నామని అన్నారు.. ఆ విగ్రహం మన అమ్మకు, అక్కకు ప్రతిరూపమని పేర్కొన్నారు. దేశానికే ఆదర్శంగా కులగణన చేపడుతున్నామని వివరించారు. 98 శాతం కులగణన జరిగిందని వెల్లడించారు. హైదరాబాద్?లోని కోకాపేట్?లో కురుమ భవన ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కురుమల నిజాయితీని, గొప్పతనాన్ని ముఖ్యమంత్రి కొనియాడారు. కురుమలు అత్యంత నమ్మకస్తులని తాను ఎప్పుడూ చెబుతూ ఉంటానని, ఊళ్లో భూమి అమ్ముకోవాలంటే ముందు కురుమలకు అమ్ముకోవాలని చెబుతుంటానని తెలిపారు. పార్లమెంటులో కూడ కురుమ సోదరుల ప్రాతినిధ్యం పెంచుతామని చెప్పారు."కురుములకు భూమి అమ్మితే డబ్బు నడుముకు కట్టుకుని తెచ్చి ఇస్తారు.. వారు ఇచ్చిన డబ్బును లెక్కపెట్టుకోవాల్సిన అవసరం లేదు. దొడ్డి కొమురయ్య ఆనాడు రైతాంగ పోరాటంలో తెగువ చూపారు. దొడ్డి కొమురయ్య రైతాంగ పోరాటాన్ని ముందుండి నడిపారు. కురుమలు తెలంగాణ పునర్?నిర్మాణంలో భాగస్వాములు కావాలనేది ప్రభుత్వ కోరిక. ఈ కురుమ భవనం విద్యకు వేదిక కావాలని అన్నారు. కురుమలకు, యాదవులకు రెండేసి చొప్పున ఎంపీ సీట్లు ఇచ్చామని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి గుర్తు చేశారు. కురుమలను గెలిపించుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. గెలవకపోతే టికెట్లు ఎందుకు ఇచ్చారని ప్రశ్నలు వస్తాయని చెప్పారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కురుమ వర్గానికి చెందిన వ్యక్తినేనని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎట్టిపరిస్థితుల్లో ఎస్సీ కులాలకు అన్యాయం చేయనని, రిజర్వేషన్ల విషయంలో అందరికీ న్యాయం చేసే బాధ్యత తనదేనని తెలిపారు. హైదరాబాద్ లోని హోటల్ దసపల్లాలో గ్లోబల్ మాదిగ డే %-% 2024 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తరాల నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం ఓ వర్గం చేస్తున్న పోరాటానికి మద్ధతుగా.. ఇటీవల సుప్రీం కోర్టు నుంచి సానుకూల తీర్పు వెలువడింది. దానిని ప్రస్తావించిన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సుప్రీంకోర్టులోని మాదిగ ఉపకులాల రిజర్వేషన్ల కేసులో బలమైన వాదనలు వినిపించినట్లు వెల్లడించారు. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ మాదిగ కుల ఉపకులాల రిజర్వేషన్లపై స్పష్టమైన విధానాన్ని తెలియజేసిందని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ అంశంపై ఎన్నికల సమయంలోనే తమ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టమైన ప్రకటన చేశారని గుర్తు చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. మాదిగలకు సంబంధించి అనుకూల నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు దానంతట అదే రాలేదని వ్యాఖ్యానించిన సీఎం రేవంత్ రెడ్డి.. మాదిగలకు అనుకూలంగా తీర్పు రావటంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ గారి నేతృత్వంలో ప్రత్యేకంగా న్యాయవాదులను నియమించి వాదనను వినిపించినట్లు తెలియజేశారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు విలువరించటంతో ఇక రాష్ట్ర ప్రభుత్వం సైతం ఆ తీర్పును తూచా తప్పకుండా అమలు చేస్తుందని శాసనసభ వేదిక ప్రకటించినట్లు సీఎం తెలిపారు. తెలంగాణ సమస్యలానే ఎస్సీ వర్గీకరణ సమస్యను జఠిలంగా మారిపోయిందన్న సీఎం రేవంత్ రెడ్డి.. ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వాలు నిర్ణయం తీసుకుని అమలు చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. తరాలుగా మాదికలు ఆకాంక్షిస్తున్నట్లుగా రిజర్వేషన్ల వర్గీకరణ అంశంలో న్యాయం ఉందని.. వారికి న్యాయం చేయాలని ఆలోచన తమ ప్రభుత్వానికి ఉందని తెలిపారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే కార్యచరణ మొదలుపెట్టిందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. న్యాయపరమైన చిక్కులు ఎదురుకాకుండా వర్గీకరణను అమలు చేసేందుకు చేపట్టాల్సిన విధివిధానాలు పై అధ్యయనం చేసేందుకు అధ్యయనం చేస్తున్నామని, అందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించినట్లు తెలియజేశారు. 60 రోజుల్లో నివేదిక ఇవ్వాలని జ్యూడిషియల్ కమిషన్ సైతం నియమించినట్లు వెల్లడించారు. మరో వారం రోజుల్లో నివేదిక వచ్చే అవకాశం ఉందని, దాని ఆధారంగానే ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం మాదిగ కులస్తులు అడగకుండానే ప్రభుత్వంలో మంచి అవకాశాలు కల్పిస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి.. సీఎం పేషీలో ఆ సామాజిక వర్గం వాళ్లు ఉండాలనే ఉద్దేశ్యంతోనే డాక్టర్ సంగీతను నియమించినట్లు తెలిపారు. వందల ఏళ్ల చరిత్ర ఉన్న ఉస్మానియా యూనివర్శిటీలో ఎన్నడూ లేనివిధంగా వైస్ ఛాన్స్ లర్ గా ఈ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని నియమించినట్లు తెలిపారు. %××% వీసీగా, విద్యా కమిషన్ మెంబర్ గా, ఉన్నత విద్యా శాఖలో మాదిగ సామాజిక వర్గానికి అవకాశం కల్పించామంటూ ప్రకటించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న స్కిల్ యూనివర్సిటీ బోర్డు డైరెక్టర్ గాను పగిడిపాటి దేవయ్యను నియమించామన్న రేవంత్ రెడ్డి.. తాను ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం మాదిగ సామాజిక వర్గానికి అన్యాయం జరగదని, జరగనివ్వనని తెలిపారు. ఎస్సీలకు న్యాయం చేసేందుకు అన్ని విషయాలు విధాలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అయితే ఎస్సీ వర్గీకరణ అమల్లో కొంత ఆలస్యం కావచ్చని.. కానీ తప్పక న్యాయం జరుగుతుందని ఈ విషయంలో ఎవరికీ ఎటువంటి అనుమానాలు అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ వర్గీకరణను సమర్థవంతంగా అమలు చేసి బాధితులకు న్యాయం చేసే బాధ్యత తనదేనని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# అయ్యప్ప మాలధారణ జన్మజన్మల పుణ్యం..

## స్వాములకు అన్నదానం మహాభాగ్యం.. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి..

### చౌడమ్మగుట్ట హనుమాన్ దేవాలయంలో స్వాములకు అన్నదానం..

### శ్రీ ఆంజనేయ స్వామి పల్లకి సేవలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
అయ్యప్ప మాలదరించడం జన్మజన్మల పుణ్యమని,ఏకాగ్రత మానసిక ప్రశాంతత, దైవచింతన పెంచుతుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చౌడమ్మగుట్ట శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో శనివారం అయ్యప్ప స్వాములకు ఎమ్మెల్సీ నగర్ కుంట నవీన్ రెడ్డి అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి పల్లకి సేవలో పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం మహాభాగ్యమని, ఎంతో పుణ్యఫలం లభిస్తుందని అన్నారు. అయ్యప్ప స్వామి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ కొందుటి నరేందర్, కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం గౌడ్, ఈశ్వర్ రాజు,నడికుడ యాదగిరి యాదవ్, జూపల్లి శంకర్,చెట్ల నరసింహ,గూదే వసంతరావు,దినేష్, మల్లేష్,గూనెల్లి రమేష్,అశోక్ గౌడ్, బాల్ రెడ్డి,సికేరా రమేష్,రవి,అన్నారం రఘు గౌడ్,గడ్డమీద రమేష్ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, క్యూసెట్ శ్రీనివాస్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ,వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి,కృష్ణ చారి, శంకరయ్య యాదవ్, వీఆర్వో బచ్చన్న, యాదగిరి,పి.ప్రవీణ్ గౌడ్,పద్మా వెంకటేష్, గోరియా నాయక్,కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్,రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్,మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య,భజన భక్త బృందం,అయ్యప్ప స్వాములు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ ని

## మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించిన

### మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర చంద్ర గౌడ్..



ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్మెట్):అబ్దుల్లాపూర్మెట్మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర చంద్ర గౌడ్ నివాసానికి విచ్చేసిన ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ నీ మర్యాదపూర్వకంగా శాల్వాతో సన్మానించిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర చంద్రం గౌడ్, మందుగుల సాంబశివ తదిరులు పాల్గొన్నారు.

# మీర్ ఖాన్ పేట గ్రామంలో అయ్యప్ప స్వామి పడి పూజ ఇరుముడి పూజ మహోత్సవంలో పాల్గొన్న

### తెలంగాణ ఉద్యమకారుడు మహేశ్వరం నియోజకవర్గం కో కన్వీనర్ కాకి నరసింహ ముదిరాజ్



ప్రజావినికిడి,(కందుకూరు):
కందుకూరు మండలం మీర్కాన్ పేట గ్రామం లో కాకి సంతోష్ కుమార్ ముదిరాజ్ గురుస్వామి ఆధ్వర్యంలో కుట్టం చంద్రమోహన్ నాయర్ గురు స్వామి సమక్షంలో శ్రీ అయ్యప్ప స్వామి పడి%ఉ% ఇరుముడి పూజ మహోత్సవం లో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుడు మహేశ్వరం నియోజకవర్గం కో కన్వీనర్ కాకి నరసింహ ముదిరాజ్ అనంతరం ఆయన మాట్లాడుతూ, పవిత్రమైన అయ్యప్ప స్వాములు మాలధారణ చేసి ఇరుముడితో అయ్యప్ప స్వామి కొండకు వెళ్తున్న స్వాములకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నానని అయ్యప్ప స్వామి ఆశీస్సులు మా గ్రామం పై ఉండాలని అన్నారు.

# గంట్లవెల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవం..

### ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకుడు అందె బాబయ్య..

### పూజా కార్యక్రమాలలో బీజేవైఎం రాష్ట్ర నాయకుడు వంశీకృష్ణ..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
దేవుని బండ తండా గంట్లవెల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య అలాగే బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ లు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలకు విచ్చేసిన అందే బాబయ్య వంశీకృష్ణులను గ్రామస్తులు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం జరిగిన పూజ కార్యక్రమాలలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు అందే బాబయ్య, బీజేవైఎం రాష్ట్ర నాయకుడు వంశీకృష్ణలు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలతో పాటు వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాల వల్ల హిందూ సమాజం యొక్క అభివృద్ధి జరుగుతుందని, దేవాలయాల వల్ల హిందువుల ఐక్యత పెరుగుతుందని, దేవాలయాల నిర్మాణం వల్ల ప్రజలలో భక్తి భావం పెరుగుతుందని, దేవాలయాల నిర్మాణాల వల్ల గ్రామాభివృద్ధి జరుగుతుందని,నిత్య పూజల వల్ల గ్రామము సుభిక్షంగా ఉంటుందని,గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందోత్సాహాలతో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు లింగం నాయక్,శీను నాయక్, ఈశ్వర్ నాయక్, గోవింద్ నాయక్,గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం లో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలురు, బాలికలకు రంగారెడ్డి జిల్లా జట్ల కు ఎంపిక నిర్వహించ బడునని రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం.రవి కుమార్ అలాగే కార్యదర్శి సుధాకర్ రెడ్డి చంద్రమోహన్ శనివారం రాజు తెలిపినారు. బాలికల జట్టుకు ఎంపిక అయిన క్రీడా కారిణులు ఈ నెల 23 నుండి 25 వరకు మేడ్చల్ జిల్లా యందు జరుగు అంతర్ జిల్లా పోటీలలో రంగారెడ్డి జిల్లా తరుపున పాల్గొంటారు.అదేవిధంగా జిల్లా జట్టుకు ఎంపిక కాబడిన బాలురు తేదీ ఈ నెల 27 నుండి 30 వరకు జనగాం జిల్లా యందు నిర్వహించ బదును.50 వ జూనియర్ అంతర్ జిల్లా కబడ్డీ పోటీలలో రంగారెడ్డి జిల్లా తరుపున పాల్గొంటారు.కావున ఇట్టి రంగారెడ్డి జిల్లా బాలురు, బాలికలు కబడ్డీ జట్టు ఎంపిక పోటీలలో పాల్గొనాల్సిందిగా కోరడం జరిగింది. బాలురు 70కేజీ ల లోపు,బాలికలు 65 కేజీ ల లోపు 12జనవరి2005 తరువాత పుట్టిన వారు అర్హులు అని తెలిపారు.అదేవిధంగా తమ యొక్క ఆధార్ కార్డ్ తీసికురావాలని తెలిపారు.
మరిన్ని వివరాలకు జె. చంద్రమోహన్, 7661992581.ఈ.రాజు,9000038272, పి.సుధాకర్ రెడ్డి-ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారురంగారెడ్డి జిల్లా కబడ్డీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గోపాల్ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## సీనియర్ సిటిజన్స్వెల్ఫేర్ అసోసియేషన్వారి


# 5వ వార్షికోత్సవ ఆత్మీయ సమ్మేళనం..





ప్రజావినికిడి,(నాగోల్):
శనివారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని మధుర నగర్ లో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ వార్షికోత్సవం ఆత్మీయ సమ్మేళనం లో స్థానిక ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ తిపత్తి యాదయ్య,నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారికి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, సమాజంలో సీనియర్ సిటిజన్స్ ను గౌరవించడం, ఆదరించడం మనందరి బాధ్యత.
మారుతున్నకాలమాన పరిస్థితులలో ఉమ్మడి కుటుంబాలు వెరైతున్నాయి.సొంత పిల్లలు కొడుకులు, కుమార్తెలు ఉద్యోగరీత్యా,ఉపాధి కొరకు వివిధ ప్రాంతాలలో ఉంటూ స్థిరపడిపోవడంతో వారు తల్లిదండ్రులకు దూరమవుతున్నారు.
కనీపెంచి పెద్ద వేసిన తల్లిదండ్రులను, వృద్యాపంలో చూసు కోవాల్సిన, పోషించాల్సిన బాధ్యత వారి పైన ఉన్నది.
పిల్లలు వారి తల్లిదండ్రులను మరింత జాగ్రత్తగా చూసుకోవాలి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వృద్ధాప్యంలో ఉన్న సీనియర్ సిటిజన్స్ కు ఉచిత రవాణా సౌకర్యం,ఉచితంగా హాస్పిటల్స్ చికిత్సను అందించటం,డే కేర్ సెంటర్స్ ను ఏర్పాటు చేయాలని,వయో వృద్ధుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని కోరుతున్నాం.
మా వంతు కర్తవ్యం గా సీనియర్ సిటిజన్స్ కు అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని తెలుపుతున్నాను.
మధురానగర్ కాలనీ సీనియర్ సిటిజెన్స్ ఐక్యమత్యంగా ఉంటూ అనేక సామాజిక సాంఘిక కార్యక్రమాలు నడుపుతున్నందుకు.. అభినందనలు తెలుపుతున్నాం అని అన్నారు.

# సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది..:ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..



బాధిత భర్త మల్లారెడ్డి కి1,00,000 రూపాయల ఎల్.ఓ.సీ.అందజేస్తున్న ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
మాన్సూరబాద్ డివిజన్ పరిధిలోని త్యాగరాయ కాలనీ నందు నివాసం ఉంటున్న అలివేళమ్మ మోకాళ్ల నొప్పులకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుదీర్ రెడ్డిని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 1,00,000(ఒక లక్ష రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ, పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు తిలక్ రావు,కృష్ణ పాల్గొన్నారు.

# సినిమా ఎప్పుడూ భావోద్వేగాల యుద్ధభూమే

### దేశభక్తి, ఐక్యతను సినిమా ప్రేరేపిస్తుంది
### అల్లు అర్జున్‌ను కావాలనే అరెస్టు చేశారు
### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

హైదరాబాద్‌డిసెంబర్ 14ప్రజా వినికిడి:
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మరోసారి అల్లు అర్జున్‌కు మద్దతుగా మాట్లాడారు. అదే సమయంలో సీఎం రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు. "సినిమావాళ్లు చేసేది పక్కా బిజినెస్. హీరోలు డబ్బులు పెడుతున్నారు.. ఆ తర్వాత సంపాదించుకుంటున్నారు. వాళ్లేమైనా సరిహద్దుల్లో సైనికుల వలే యుద్ధాలు చేస్తున్నారా?" అని నిన్న ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై తాజాగా బండి సంజయ్ స్పందించారు. సినిమా ఎప్పుడూ భావోద్వేగాల యుద్ధభూమేనని అన్నారు. దేశభక్తి, ఐక్యతను సినిమా ప్రేరేపిస్తుందని తెలిపారు. దేశభక్తి కేవలం సరిహద్దుల్లోనే కాదు, ప్రజల్లో స్ఫూర్తి నింపడంలో కూడా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. అనేక సినిమా పాటలు దేశాన్ని కదిలించాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అల్లు అర్జున్‌ను కావాలనే అరెస్టు చేశారని, ఆయన విషయంలో పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని బండి సంజయ్ చెప్పుకొచ్చారు.

### హెూసన్నా పెంతుకొస్తు ఫెయిత్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో

## ఘనంగా ముగిసిన క్రిస్మస్ సువార్త సభలు..




ప్రజావినికిడి,(ఎల్బీనగర్):దమనసురాబాద్ లోని హెూసన్నా పెంతుకొస్తు ఫెయిత్ మినిస్ట్రీస్ నిర్వాహకులు పాస్టర్ నెహెమ్యా రాబర్ట్ ఆధ్వర్యంలో కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో మూడు రోజుల్లో భాగంగా జరుగుతున్న క్రిస్మస్ సువార్త సభలు చివరి రోజు ఎంతో అంగరంగ వైభవంగా ముగిసాయి. ఈ మూడు రోజుల్లో భాగంగా వర్తమానికులు పాస్టర్ జయరాజు,పాస్టర్ జబరాజ్,పాస్టర్ జాన్ మంగాచార్యులు చక్కని ఉపమానాలతో సువార్తను అందించి ఆ ఏసు మహిమను అందరికీ తెలియజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు నెహెమ్యా రాబర్ట్ మాట్లాడుతూ, ఇదేవిధంగా ప్రతి సంవత్సరం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆ యేసు ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దైవజనులు,దైవ సేవకులు,విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోగుల సహాయకులకు అన్నదానం..



ప్రజా వినికిడి, (నాంపల్లి) : అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, టీఎన్జీవోస్ కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సయ్యద్ మాజిదుల్లా హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో శనివారం మెహదీ నవాబ్ జంగ్క్యాన్సర్ ఆసుపత్రిలో 500 రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కేఆర్ రాజ్ కుమార్, కేంద్ర సంఘ క్రీడా కార్యదర్శి బొల్లిగిద్ద శంకర్, జిల్లా సభ్యులు వైద్యక్ శాస్త్ర, ముఖీమ్ ఖురేషి, నాలుగో తరగతి కేంద్ర యూనియన్ సభ్యులు ఖాదర్ బిన్ హసన్, ప్రొఫెషన్ ఎక్సైజ్ సభ్యులు కృష్ణ, రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ సభ్యులు అఫ్జల్ ఫయాజ్ క్యాన్సర్ ఆస్పత్రి కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం..

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..






ప్రజావినికిడి, (శంషాబాద్): డిసెంబర్ 14, ప్రభుత్వ హాస్టళ్ళు,అన్ని గురుకులాల్లో డైట్,కాస్మోటిక్ ఛార్జీలు 40 శాతం పెంచిన సందర్భంగా శంషాబాద్ లోని బీసీ బాలర సంక్షేమ హాస్టల్ ను సందర్శించి, విద్యార్థుల యోగ క్షేమాలను తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అనంతరం హాస్టల్లో ఉన్న సౌకర్యాలను తనిఖీ చేసి,వంట గదిని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని హాస్టల్ విద్యా ర్థులకు పెంచిన డైట్,కాస్మెటిక్ చార్జీలు గ్రీన్ చానల్ ద్వారా పెరిగిన డైట్ చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లకు, హాస్టల్ సిబ్బందికి ఉందని చెప్పారు. విద్యార్థుల బాధలు తెలిసిన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండటం వల్ల విద్యారంగ సమస్యలు త్వరిత గతిన పరిష్కారం అవుతున్నాయని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు డైట్, కాస్మెటిక్ చార్జీలను పెంచినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో గురుకుల పాఠశాల, హాస్టల్ విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.ఎమ్మెల్యే అధికారులు, విద్యార్థులతో కలసి భోజనం చేసారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఎస్ ఏ ఎం రిస్వి,జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి,అధికారులు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రోగుల సహాయకులకు అన్నదానం..

ప్రజా వినికిడి, (నాంపల్లి) : అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, టీఎన్జీవోస్ కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సయ్యద్ మాజిదుల్లా హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో శనివారం మెహదీ నవాబ్ జంగ్ క్యాన్సర్ ఆసుపత్రిలో 500 రోగుల సహాయకులకు



అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కేఆర్ రాజ్ కుమార్, కేంద్ర సంఘ క్రీడా కార్యదర్శి బొల్లిగిద్ద శంకర్, జిల్లా సభ్యులు వైద్యక్ శాస్త్ర, ముఖీమ్ ఖురేషి, నాలుగో తరగతి కేంద్ర యూనియన్ సభ్యులు ఖాదర్ బిన్ హసన్, ప్రొఫెషన్ ఎక్సైజ్ సభ్యులు కృష్ణ, రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ సభ్యులు అఫ్జల్ ఫయాజ్ క్యాన్సర్ ఆస్పత్రి కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం..

- బిఆర్ఎస్ పార్టీ పార్టీలో చేరిన బొడ్డు శ్రీధర్ మిత్ర బృందం..

-రాష్ట్ర సమితి యువ నాయకుడు పట్లొల్ల కార్తీక్..

- బి.ఆర్.ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ..



ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): డిసెంబర్ 14, తెలంగాణ రాష్ట్ర సమితి యువ నాయకుడు పట్లొల్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో శనివారం నాడు శ్రీకృష్ణ ప్లాజా బాంక్వెట్ హాల్ (దిలీప్ సూపర్ మార్కెట్ పైన) నందు జరిగిన మణికొండ తెలంగాణ రాష్ట్ర సమితి కార్యకర్తల సమావేశంలో దాదాపు 300 మంది పైన సాఫ్ట్ వేర్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారస్తులు తదితరులు కిక్కిరిసిన జనంతో బొడ్డు శ్రీధర్ ఆద్వర్యంలో పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడానికి చేరడం జరిగినదని పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలిపారు.ఆయన మాట్లాడుతూ మణికొండ మున్సిపల్ పరిధిలోని భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు చేస్తున్న ప్రజాభిప్రాయ సేకరణకు,అందు నిమిత్తం సదరు అధికారులను కలసి ప్రజల మేలుకోరి సమస్యల నివారణకు దిన దినము ముందుకు సాగుతు చేస్తున్న కృషికి ఆకర్షితులై పార్టీలో చేరిన బొడ్డు శ్రీధర్ మిత్ర బృందంలలో ముఖ్యులు కనుమూరు రాధిక, రావుల రాజశేఖర్ రెడ్డి, అమృత్ కుమార్, జగదీష్,నారాయణ



రాజు,శ్రీకాంత్ బిక్కుమండ్ల,శ్రావణ్ కుమార్,ప్రణిత వెల్లంకి,రాజు,బాషా తదితరులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ ఎస్సి బాయ్స్ హాస్టల్ లో న్యూ కామన్ డైట్ మెనూ ప్రారంభించిన కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..








ప్రజావినికిడి,(నాగోల్): శనివారం రోజు నాగోల్ డివిజన్ లోని పరిధిలోని గవర్నమెంట్ ఎస్సి బాయ్స్ హాస్టల్ లో న్యూ కామన్ డైట్ మెనూ నీ ప్రారంభించిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, అన్నింటిలో ఒకే తీరుగా భోజనం అమలు చేయాలి మెనూలో చూపిన విధంగా ప్రతిరోజూ దానిని ఫాలో కావాలి అని అన్నారు.ఆహార కల్తీ జరిగినప్పుడు తనిఖీ చేసి కారణాలు, బాధ్యులను గుర్తించేందుకు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలి అని ఈ ప్రభుత్వం ను హెచ్చరిస్తున్నాను. ఆహార భద్రతా కమిటీలను ఏర్పాటు చేయాలి,ఫుడ్ పాయిజన్ కాకుండా చూడాలి,మంచి క్వాలిటీ ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల శ్రీనివాస్ గౌడ్,రాము యాదవ్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టి ప్రభుత్వ హాస్టల్ లో న్యూ కామన్ డైట్ మెనూనీ ప్రారంభించిన కార్పొరేటర్ పవన్ కుమార్..

ప్రజావినికిడి,(కొత్తపేట): శనివారం రోజు కొత్తపేట డివిజన్ పరిధిలోని వున్నటువంటి ఎస్టి ప్రభుత్వ హాస్టల్ లో న్యూ కామన్ డైట్ మెనూనీ ప్రారంభించిన కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ డి ఎస్ ఓవెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం హాస్టల్ గదులు,బాత్రూం నీటి సదుపాయాలను పరిశీలించారు. అనంతరం హాస్టల్లో వున్నటువంటి సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మరియు కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు మంచి భోజనం అందించాలని సకల సౌకర్యాలు వుండేలా చూసుకోవాలనీ, బాత్రూంలను కూడా మరమ్మత్తులు



చేయించాలని వార్డెన్ గోపాల్ రెడ్డిని కోరారు.విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో



వారితో పాటు సిబ్బందులు శ్రీనివాస్,సిద్దు, నాయకులు కొత్త తిరుమల,వెంకట్ రెడ్డి, గట్టు మహేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 3నుంచే ఇంటర్ పరీక్షలు!!

### తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఖరారు! పరీక్షల తేదీలపై కసరత్తు చేస్తున్న అధికారులు

### అధికారికంగా ప్రకటన వెలువడడమే తరువాయి

హైదరాబాద్, డిసెంబర్ 14ప్రజా వినికిడి:

ఇంటర్ పరీక్షల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని, షెడ్యూల్ ఖరారు చేసే అంశం తుది దశలో ఉందని అధికార వర్గాలు తెలిపాయి. షెడ్యూల్ దాదాపుగా ఖరారైందని వివరించాయి. వచ్చే వారంలో అధికారికంగా షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అనధికారిక సమాచారం ప్రకారం.. మార్చిలో పరీక్షలు నిర్వహించాలని, ఆ నెలాఖరులోగా అన్ని పరీక్షలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.దీనికి అనుగుణంగా మార్చి 3వ తేదీ నుంచే ఇంటర్ పరీక్షలు ప్రారంభిచనున్నట్లు సమాచారం. ఇంటర్ అన్ని గ్రూపులకు చెందిన పరీక్షలు నిర్వహించేందుకు దాదాపు 15 నుంచి 20




రోజుల సమయం పడుతుంది. నెలాఖరులోగా పరీక్షలు పూర్తిచేయాలంటే మార్చి 3న పరీక్షలు ప్రారంభించాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. ఇక, ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ ఫిబ్రవరిలో పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఇంటర్ పరీక్షల ఫీజు గడువు డిసెంబర్ 3 తో ముగియగా ఆలస్య రుసుముతో జనవరి 2 వరకు ఫీజు చెల్లించే అవకాశం ఇంటర్ బోర్డ్ కల్పించింది. రూ.2 వేల ఆలస్య రుసుముతో ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 9 నుంచి 10 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరవుతారని ఇంటర్ బోర్డ్ అధికారులు తెలిపారు. దీనికి తగ్గట్లు రాష్ట్రంలో పరీక్షలకు ఏర్పాట్లు చేయనున్నట్లు వివరించారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# రాష్ట్రంలో మధుమేహ రోగుల సంఖ్య దేశంలోనే మూడోస్థానంలో తెలంగాణ

హైదరాబాద్‌డిసెంబర్ 14ప్రజా వినికిడి: మధుమేహ రోగుల సంఖ్య విషయంలో తెలంగాణ.. దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనే మూడోస్థానంలో నిలిచింది. మన రాష్ట్రంలో మూడు పదులు పైబడిన వారిలో 14 శాతం మంది షుగర్ పేషంట్స్ ఉన్నారని.. కేంద్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ తాజాగా పార్లమెంట్‌కు ఇచ్చిన నివేదికలో పేర్కొంది. అసంక్రామిక (ఒకరి నుంచి మరొకరికి సోకని) వ్యాధుల (ఎన్‌సీడీ) పోర్టల్ ప్రకారం ఈ ఏడాది నవంబర్ 30 వరకూ అన్ని రాష్ట్రాల్లో నమోదైన డయాబెటిస్ గణాంకాల వివరాలను అందులో వెల్లడించింది. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎమ్)లో ఒక కార్యక్రమమైన ఎన్‌సీడీ స్క్రీనింగ్‌లో భాగంగా 30 ఏళ్లు దాటిన వారికి వైద్య, ఆరోగ్యశాఖ రక్తపోటు, మధుమేహానికి సంబంధించిన పరీక్షలు చేశారు. మొదటి రెండు స్థానాల్లో పంజాబ్, మహారాష్ట్ర ఉన్నాయి. పంజాబ్‌లో 20.51 లక్షల మందికి పరీక్షలు చేయగా.. ఏకంగా 6.73 లక్షల మందికి (32.82 శాతం) మధుమేహం ఉన్నట్టు తేలింది. మహారాష్ట్రలో 2.49 కోట్లమందికి పరీక్షలు చేయగా.. 40.03 లక్షల మంది (16 శాతం) డయాబెటిస్ బాధితులున్నట్టు వెల్లడైంది. మూడో స్థానంలో తెలంగాణ ఉండగా.. ఆ తర్వాత స్థానాల్లో వరుసగా రాజస్థాన్ (13 శాతం), కర్ణాటక (12 శాతం), మధ్యప్రదేశ్ (11 శాతం) ఉన్నాయి. ఇక చిన్నవైన ఈశాన్యరాష్ట్రాల్లో నాగాలాండ్‌లో 32 శాతం, సిక్కింలో 25 శాతం షుగర్ వ్యాధిగ్రస్తులున్నట్టు ఎన్‌సీడీ లెక్కలు చెబుతున్నాయి. కేంద్ర పాలిత ప్రాంతాల్లో 55 శాతం కేసులతో పుదుచ్చేరి అగ్రస్థానంలో ఉంది. అక్కడ లక్ష మందికి పరీక్షలు చేయగా అందులో 55 వేలమందికి షుగర్ ఉన్నట్లు తేలింది. అండమాన్ నికోబార్‌లో 23 శాతం మంది మధుమేహులున్నారు. మన దగ్గర పట్టణ, నగర జనాభా ఎక్కువ. తెలంగాణలో 42 శాతం మంది పట్టణాల్లో ఉంటున్నారు. ఉద్యోగులు, వైట్ కాలర్ జాబ్ చేసే వారి సంఖ్యా ఎక్కువే. మనది ధనిక రాష్ట్రం కావడంతో అలవాట్లు కూడా అలాగే మారాయి. చాలామంది ఇంట్లో తినడం మానేసి బయటే ఎక్కువగా తింటున్నారు. దేశంలో ఏ నగరంలోనూ లేని విధంగా మన హైదరాబాద్‌లో రెస్టారెంట్లు, హెూటళ్లు అన్నీ కలిపి 72 వేలకు




పైగా ఉన్నాయంటే.. పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. జీవనశైలి చాలా మారింది. శారీరక శ్రమ తగ్గింది. వరి అన్నం ఎక్కువగా తినడం, ఒత్తిడితో కూడిన ఉద్యోగాలు, ధూమపానం, మద్యపానం, కొద్ది దూరాలకు కూడా.. నడవడం మానేసి వాహనాలపై వెళ్లడం వంటి అలవాట్లతో మనదగ్గర షుగర్ పేషంట్స్ పెరుగుతున్నారు. 30ల్లోనే డయాబెటిస్ కేసుల సంఖ్య పెరుగుతోంది. 25 ఏళ్లకే ప్రీ-డయాబెటిస్ కేసులు వస్తున్నాయి. పిల్లల్లోనూ ఈ పరిస్థితి కనిపిస్తోంది. ఈ పరిస్థితి మారాలంటే.. జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి. శారీరక శ్రమ, వ్యాయాయం, ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లను అలవర్చుకోవాలంటున్నారు డాక్టర్లు. ఆఫీసులో పనిచేసేవారైతే.. ఎక్కువసేపు కదలకుండా కూర్చోకూడదు. కనీసం అరగంట %-% గంటకు ఒకసారి లేచి అటూ ఇటూ తిరగాలి. నిత్యం వ్యాయామం చేయడం లేదా వారానికి కనీసం మూడు రోజులైనా కసరత్తులు చేయడం మంచిది. కంటి నిండా నిద్ర కూడా ముఖ్యమే. రోజుకు ఎనిమిది గంటలపాటు.. అంతరాయం లేని నిద్ర ఆరోగ్యానికి అన్ని విధాలా మంచిది. మధుమేహం బారిన పడ్డట్టు నిర్ధారణ అయిన వెంటనే.. బరువు తగ్గగలిగితే రక్తంలో చక్కెరస్థాయులను అదుపులో ఉంచవచ్చని ఒక అధ్యయనంలో వెల్లడైంది. వైద్యులు, పోషకాహార నిపుణుల సాయంతో ఆహారపుటలవాట్లను మార్చుకుని, రోజూ వ్యాయామం చేయడం ద్వారా బరువు తగ్గడానికి ప్రయత్నం చేయాలి. భారీ స్థూలకాయంతో బాధపడేవారు, బాడీ మాస్ ఇండెక్స్ 35 కంటే ఎక్కువగా ఉండేవారు.. షుగర్ వచ్చిన తొలినాళ్లలో.. వైద్య నిపుణులను సంప్రదించి, బేరియాట్రిక్ సర్జరీ వంటి ప్రత్యామ్నాయాలనూ పరిశీలించవచ్చు. మధుమేహాన్ని పూర్తిగా నయం చేయడానికి ప్రపంచవ్యాప్తంగా శాస్త్రజ్ఞులు చాలా పరిశోధనలే చేస్తున్నారు. సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్, షుగర్ ఉన్నా లేనట్టే జీవించేలా చేసే ఇన్సులిన్ మాత్రల వంటి ప్రయోగాలు చాలా జరుగుతున్నాయి. అవి విజయవంతమై షుగర్‌ను నయం చేసే మందులు అందుబాటులోకి వచ్చే దాకా మన జాగ్రత్తలో మనం ఉండాల్సిందే.దేశంలో దక్షిణాది రాష్ట్రాలు డయాబెటిస్ కేంద్రాలుగా మారుతున్నట్టు ప్రస్తుత గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ఏడాది చేసిన పరీక్షల్లో మధుమేహ బాధితులుగా తేలినవారు దేశం మొత్తమ్మీదా కలిపి 2.96 కోట్ల మంది ఉండగా.. అందులో 1.36 కోట్ల మంది ఏపీ, తెలంగాణ, కేరళ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచే ఉన్నారు.

# కంట్రోల్‌రూం సేవలను ప్రారంభించిన జీహెచ్‌ఎంసీ

## నగరంలో నిర్లక్ష్యంగా సమగ్ర ఇంటింటి సర్వే

హైదరాబాద్, డిసెంబర్ 14ప్రజా వినికిడి:
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినటువంటి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అధికారుల నిర్లక్ష్యం కారణంగా చాలా కాలనీల్లో జరగలేదు. అంతలోనే ప్రభుత్వం నగరంలో కుటుంబ సర్వే ముగిసినట్లుగా ప్రకటించడంతో ఆయా కాలనీవాసులు ఆందోళన చెందారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వెల్లడంతో గ్రేటర్? నగర వాసుల కోసం కంట్రోల్? రూమును ఏర్పాటు చేయాలని జీహెచ్‌ఎంసీ(గ్రేటర్? హైదరాబాద్? మున్సిపల్? కార్పొరేషన్?)ను ఆదేశించింది. ఈ మేరకు కుటుంబ సర్వేలో వివరాలు నమోదు చేసుకోవాలనుకునే వారు బల్దియా కంట్రోల్? రూం నంబర్? 040 2111 1111కు సంప్రదించాలని జీహెచ్?ఎంసీ శుక్రవారం ప్రకటించింది. నగరంలో నిర్లక్ష్యంగా సమగ్ర ఇంటింటి సర్వే : జీహెచ్?ఎంసీ పరిధిలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే దారితప్పింది. హైదరాబాద్?లో వేలాది అపార్టుమెంట్లకు ఎన్యూమరేటర్లు వెళ్లకుండానే వెళ్లినట్లుగా సర్వే ఫారాలను వారే నింపేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో తమకు ఆసక్తి లేదని ఆప్షన్?తో సర్వే ఫారాలపై ఎన్యుమరేటర్లే పేర్కొంటూ సర్వే ముగిసిందనిపిస్తున్నారు. దాదాపు అధికారులు 20 శాతం ఇళ్లల్లో సమగ్ర కుటుంబ సర్వే




చేయలేదు. నగరంలో డిసెంబర్? 2న సమగ్ర కుటుంబ సర్వే పూర్తయిందని అధికారులు వెల్లడించినప్పటికీ తమ ఇంటికి ఎవరూ రాలేదంటూ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై పలు ఫిర్యాదులు రావడంతో గ్రేటర్ అధికారులు దీనిపై దృష్టి సారించి టోల్? ఫ్రీ నెంబర్ ఇచ్చారు. కాగా ప్రజల నుంచి సర్వే ద్వారా సేకరించినటువంటి సమాచారం కూడా అసంపూర్తిగా ఉందనే వాదన కూడా వినిపిస్తోంది. ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఐఏఎస్ అధికారులు, పురపాలకశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించినప్పటికీ ఫలితం నామమాత్రంగానే ఉందని సమాచారం. సుమారు 70 ప్రశ్నలతో రూపుదిద్దుకున్నటువంటి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పత్రాన్ని చూసి ప్రారంభంలో ప్రజలు తమ వివరాలను ఇచ్చేందుకు వెనకడుగు వేశారు. ఈ క్రమంలో ఆందోళన వ్యక్తం చేయగా వెంటనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. దీంతో సర్వేకు వెళ్లే ఎన్యుమరేటర్లకు తగిన స్వేచ్ఛ ఇచ్చింది. అయితే ఎక్కువ మంది సిబ్బంది ఆ స్వేచ్ఛను సద్వినియోగం చేసుకోగా మరికొంతమంది దుర్వినియోగం చేశారని ఆరోపణలు వస్తున్నాయి. కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లో దాదాపు 25 శాతం ఇంటింటికి స్టిక్కర్లు అతికించలేదని సమాచారం. ఆల్విన్ సొసైటీలో ఇంటింటి స్టిక్కర్లను అతికించగా సర్వే మాత్రం జరగలేదు. బాలానగర్ సాయినగర్‌లో ఇళ్లకు స్టిక్కర్లని అంటించి మమ అనిపించారు. పాతబస్తీలోని ఛత్రినాక, గౌలిపుర, మూసబౌలి, శ్రీరామ్‌నగర్‌కాలనీ, గాంధీబొమ్మకాలనీ, లంగర్‌హౌజ్‌లోని షేక్‌పేట మారుతినగర్, మారుతినగర్, బంజారాహిల్స్ రోడ్డు నెం.1లోని నవీన్‌నగర్, ఆనంద్‌నగర్‌లోని పలు వీధుల్లో, బేగంపేట మయూరినగర్, బల్కంపేట సాయిబాబా టెంపుల్ వీధి, బ్రాహ్మణవాడి, ఓల్డ్‌కస్టమ్స్ బస్తీ, వనస్థలిపురం, ఎస్‌కేడీనగర్ బీఎన్‌రెడ్డి కాలనీతో పాటు మూసాపేట ఆంజనేయనగర్‌లోని పలు అపార్ట్‌మెంట్లను, నిజాంపేట ఇన్‌కాయిస్‌రోడ్డు, గచ్చిబౌలి జనార్ధన్‌హిల్స్ తదితర ప్రాంతాలను గాలికొదిలేశారని ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు.



# చేగూర్ లో ఎస్ కే కిచెన్ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..

ప్రజావినికిడి,(నందిగామ):
యువత స్వయం ఉపాధితో సొంతంగా తమ కాళ్ళపై నిలబడి ఆర్థిక రంగంలో ఎదిగి, ఆర్థికంగా బలపడినప్పుడే కుటుంబాభివృద్ధి తద్వారా సమాజ అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. శనివారంరోజు నందిగామ మండలం చేగూరు గ్రామంలో ఎస్ కే కిచెన్ రెస్టారెంట్ ని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని కిచెన్ రెస్టారెంట్ యజమాని ఎలికట్ట శివకుమార్ సాదరంగా ఆహ్వానించి ఆయనకు సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రెస్టారెంట్ నిర్వాహాకుడు ఎలికట్ట శివకుమార్ కు వ్యాపారం బాగా అభివృద్ధి చెందాలని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో చేగూరు గ్రామ యువకులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

## చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం..

**ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు.**

**ఆంజనేయస్వామి పల్లకి సేవలో పాల్గొని పల్లకి మోసిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి..**

**దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం తరపున కాకుండా తన కుటుంబం తరపున పెద్ద ఎత్తున విరాళం ఇస్తానన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**

ప్రజావినికిడి,(షాద్ నగర్):
మెడలో అయ్యప్ప మాలలు వేసుకోవడం, మండలం అంటే 41 రోజులపాటు కఠిన దీక్ష పాటించడం,చల్లటి చలిలో ప్రాతః కాల స్నానమాచరించడం, రోజంతా స్వామి నామస్మరణ భక్తి పారవశ్యంలో తరించడం స్వాముల దీక్ష కార్యక్రమంలో జరుగుతూ ఉంటుంది. ఎంతో భక్తినిష్ఠలతో కొనసాగే దీక్ష స్వాములకు అన్న ప్రసాద వితరణ గావించడం పూర్వజన్మ సుకృతం,అన్ని దానాలలో అతి గొప్ప దానం.అలాంటి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి దేవాలయంలో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ఏర్పాటు చేశారు.మొదటగా ఆంజనేయస్వామి దేవాలయంకు విచ్చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం జరిగిన ఆంజనేయస్వామి పల్లకి సేవ కార్యక్రమంలో పాల్గొని పల్లకిని మోసి, తదనంతరము భజన భక్తులు ఆలకించిన భజన కీర్తనలకు అడుగులు వేసి ఆటలు ఆడారు. అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని అయ్యప్ప భక్త సమాజం స్వాములు సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ,తనకు ఈ అవకాశం అయ్యప్ప స్వాములు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ,ఈ సందర్భంగా నియోజవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో



అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని,హనుమాన్ దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం తరపున కాకుండా తన కుటుంబం తరపున పెద్ద ఎత్తున విరాళాలు ఇస్తానని ప్రకటించారు. తన వంతు సేవగా కఠోర దీక్షను పాటించే అయ్యప్ప స్వాములకు ఒక్క పూటైనా అన్న ప్రసాద వితరణ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని నాగర్ కుంట నవీన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డి దంపతులతో పాటు పట్టణ మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్, మొదళ్లగూడ మాజీ సర్పంచ్ ఉమాదేవి, బీఆర్ఎస్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్, షాద్ నగర్ న్యాయవాద బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బీరంగూడ



జగన్మోహన్ రెడ్డి, కౌన్సిలర్ ఈశ్వర్ రాజు, పాపిరెడ్డీగూడెం మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ వావిలాల సుజీవన్, జూపల్లి శంకర్, వన్నాడ ప్రకాష్ గౌడ్ స్వామి, పిల్లి శేఖర్,ఈశ్వర్ రాజు, జూపల్లి కౌసల్య శంకర్, యాదగిరి, మామిడిపల్లి మాజీ ఎంపీటీసీ కాట్న మాధవి రవీందర్, మాజీ ఎంపిటిసి భీశ్వ రామకృష్ణ,ఎజాజ్. అడ్డు, చెట్ల నరసింహులు స్వామి, మరియు నాయకులతో పాటు అయ్యప్ప స్వాములు అందరూ పాల్గొని అన్నప్రసాద్ వితరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఏడాది పాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాధించిందేమీ లేదు: హరీశ్ రావు

**ఒకటో తేదీనే వేతనాలు ఇస్తున్నామని గప్పాలు కొడుతున్నారని విమర్శ**

**14వ తేదీ వచ్చినా జీతాలు రాలేదన్న హరీశ్ రావు**

**ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నట్లు చేస్తోన్న ప్రచారం ఆపాలన్న హరీశ్ రావు**



హైదరాబాద్‌డిసెంబర్ 14ప్రజా వినికిడి:
ఏడాది పాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాధించిందేమీ లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. 14 రోజులు గడిచినా ఇంకా జీతాలు రాలేదని మండిపడ్డారు. ఒకటో తేదీ నాడే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు గప్పాలు కొట్టారని, కానీ ఈ నెల 14వ తేదీ వచ్చినా అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు వేతనాలు చెల్లించలేదని విమర్శించారు. పది నెలలుగా అంగన్‌వాడీ కేంద్రాలకు అద్దెలు చెల్లించని దుస్థితి నెలకొందన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు, ఉద్యోగులను కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టు ఉత్తర్వులు ఉంటే తప్ప హక్కుగా రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా వారిని, వారి కుటుంబాలను క్షోభకు గురి చేస్తున్నారన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, రిటైర్డ్ టీచర్లు, ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు... ఇలా ఎంతోమందికి సకాలంలో వేతనాలు రావడం లేదని, దీంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నట్లు చేస్తున్న ప్రచారం ఇకనైనా ఆపాలన్నారు.

# యూత్ స్టార్ కి పోటీగా యూత్ ఫుల్ ఎంటర్ టైనర్!



యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ మ్యాడ్ ఎంత పెద్ద సక్సెస్ అయిందో తెలిసిందే. ఆ సినిమా విజయంతో పాటు మ్యూజికల్ గానూ పెద్ద విజయం సాధించింది. నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రల్లో నటించగా, గౌరీ ప్రియ, అనంతిక సనీల్‌కుమార్, గోపికా ఉదయన్ కథానాయికలుగా నటించారు. కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించిన చిత్రమిది. ఈ సినిమా సీక్వెల్ కూడా మ్యాడ్ స్కేర్ తెరకెక్కుతుంది. ఈ సీక్వెల్ పైనా అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే ఈ చిత్రం రిలీజ్ అవ్వాల్సి ఉంది. కానీ అనివార్య కారణాలతో డిలే అవుతుంది. అయితే తాజాగా ఈ చిత్రాన్ని నితిన్ హీరోగా నటిస్తోన్న తమ్ముడు చిత్రానికి పోటీగా దించుతున్నట్లు సమాచారం. 2025 మహాశివరాత్రి సందర్భంగా తమ్ముడు చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. సరిగ్గా అదే సమయంలో మ్యాడ్ స్క్వేర్ ని కూడా రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఇందులో ప్రియాంక జవాల్కర్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి 'లడ్డు గానీ పెళ్లి' పాట రిలీజ్ అయింది. అది సాలిడ్ హిట్ అయింది. త్వరలో మిగతా సింగిల్స్ కూడా రిలీజ్ చేయడానికి రెడీ అవుతున్నారు. అలాగే జనవరి నుంచి ప్రచారం పనులు మొదలు పెట్టాలని చూస్తున్నారు. న్యూ ఇయర్ , సంక్రాంతి సందర్భంగా సినిమా అప్ డేట్స్ ఇచ్చేలా టీమ్ ప్లాన్ చేస్తుందిట. యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ కావడంతో న్యూ ఇయర్ సందర్భంగా క్రేజీ అప్ డేట్ ఉంటుందని అభిమానులు ఆశిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్- ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు.

# మోడ్రన్ అప్సరసలా రెజీనా మెరుపులు

సౌత్ లో గ్లామరస్ హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ సొంతం చేసుకున్న అందాల భామ రెజీనా కసాండ్ర. ఈ అమ్మడు 2005లో నటిగా కెరియర్ స్టార్ట్ చేసింది. అయితే 2010లో శివ మనసులో శృతి సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. నెక్స్ సందీప్ కిషన్ కి జోడీగా రొటీన్ లవ్ స్టోరీ అనే మూవీలో చేసింది. ఈ సినిమాలు ఆశించిన స్థాయిలో మెప్పించలేదు. అయితే రవితేజకి జోడీగా చేసిన 'పవర్', సాయి ధరమ్ తేజ్ మొదటి సినిమా 'పిల్లా నువ్వు లేని జీవితం' రెజీనాకి కమర్షియల్ బ్రేక్ ఇచ్చాయి. ఈ సినిమాల తర్వాత అమ్మడు వెనక్కి తిరిగి చూసుకోలేదు. వరుసగా తెలుగులో అవకాశాలు అందుకుంది. అలాగే మాతృభాష తమిళంలో కూడా మంచి ఛాన్స్ లు అందుకుంది. ఆమె చివరిగా తెలుగులో 'ఎవరు' అనే మూవీతో సూపర్ హిట్ అందుకుంది. ఆ తరువాత చెప్పుకోదగ్గ మూవీస్ పడలేదు. తమిళంలో కూడా వరుసగా సినిమాలు చేస్తోన్న స్టార్ హీరోలతో జోడీ కట్టే అవకాశాలు మాత్రం రావడం లేదు. రీసెంట్ గా తెలుగులో 'ఉత్సవం' అనే మూవీతో రెజీనా ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ మూవీ పెద్దగా మెప్పించలేదు. అజిత్ 'విడాముయార్చి' సినిమాలో రెజీనా కీలక పాత్రలో నటించింది. హిందీలో గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాబీ డియోల్ హీరోగా తెరకెక్కుతోన్న 'జాట్' మూవీలో నటించింది. అలాగే 'సెక్షన్ 108', 'ఫ్లాష్ బ్యాక్' అనే హిందీ సినిమాలు పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్నాయి. ఇలా ఈ బ్యూటీ చేతిలో నాలుగు సినిమాలున్నాయి. ఇదిలా ఉంటే ఈ రోజు రెజీనా కసాండ్రా బర్త్ డే సందర్భగా సోషల్ మీడియాలో చాలా మంది ఆమెకి విషెస్ చెబుతున్నారు. ఉత్సవం ఇన్ స్టాగ్రామ్ పేజీలో రెజీనా గ్లామరస్ ఫోటోని షేర్ చేసి బర్త్ డే విషెస్ చెప్పారు. ఈ ఫోటోలో అమ్మడు చాలా కలర్ ఫుల్ గా ఉంది. వైట్ కలర్ లాంగ్ ఫ్రాక్ లో అదిరిపోయే అందంతో కట్టిపడేస్తోంది. చూడగానే మోడ్రన్ అప్సరసలా రెజీనా ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. హీరోయిన్ గా ఛాన్స్ లు తగ్గిన రెజీనా తన టాలెంట్ తో విభిన్న క్యారెక్టర్స్ చేస్తూ దూసుకుపోతోంది. గ్లామర్ రోల్స్ కి కూడా రెజీనా పెర్ఫెక్ట్ ఛాయస్ అని ఈ ఫోటోలు చూస్తుంటే అనిపిస్తోంది.



# మహేష్-రాజమౌళి సినిమాలో ప్రియాంక చోప్రా?



మాజీ మిస్ వరల్డ్ ప్రియాంక చోప్రా గాయకుడు, నటుడు నిక్ జోనాస్ ని పెళ్లాడి అమెరికాలో సెటిలయ్యాక కేవలం హాలీవుడ్ చిత్రాల్లో మాత్రమే నటిస్తోంది. సిటాడెల్ సీజన్- 1 లో నటించిన పీసీ ఇప్పుడు సీజన్ 2లో కూడా నటిస్తోంది. అయితే ప్రియాంక చోప్రా హిందీ చిత్రసీమకు తిరిగి వచ్చేదెప్పుడు? అంటూ అభిమానులు చాలా కాలంగా వేచి చూస్తున్నారు. ఇంతకుముందు ఫర్హాన్ అక్తర్ దర్శకత్వంలో 'జీలే జరా' చిత్రంలో నటించేందుకు సంతకం చేసింది. కానీ ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లలేదు. ఇందులో ఆలియా, కత్రిన లాంటి స్టార్లు కూడా నటించాల్సి ఉంది. కానీ మధ్యలోనే ఈ సినిమా ఆగిపోయింది. తాజా సమాచారం మేరకు ప్రియాంక చోప్రా ఒక సౌత్ సూపర్ స్టార్ సరసన నటించనుందని కథనాలొస్తున్నాయి.సూపర్ స్టార్ మహేష్ బాబు- రాజమౌళి కాంబినేషన్ లో తెరకెక్కనున్న భారీ చిత్రంలో ప్రియాంక చోప్రా కథానాయికగా నటించనుందని కథనాలొస్తున్నాయి. ఆ మేరకు ఫిలింఫేర్ తన కథనంలో ఈ వివరాల్ని వెల్లడించింది. ఈ సినిమా కోసం ఇప్పటికే మహేష్ తన మేకోవర్ తో సిద్ధంగా ఉన్నాడు. రాజమౌళి ఈ చిత్రాన్ని ఫారెస్ట్ అడ్వెంచర్ కేటగిరీలో అత్యంత భారీగా తెరకెక్కిస్తున్నారు. దాదాపు 1000 కోట్ల బడ్జెట్ తో రూపొందించే ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కిస్తారని సమాచారం. ప్రియాంక చోప్రా చివరిగా స్కై ఈజ్ పింక్ అనే చిత్రంలో నటించింది. చాలా గ్యాప్ తర్వాత మహేష్ - రాజమౌళి లాంటి క్రేజీ కాంబినేషన్ లో అవకాశం అందుకోవడం జాక్ పాట్ అనే చెప్పాలి. మహేష్ మూవీలో పీసీ అయితే మేకర్స్ అధికారికంగా దీనిని ధృవీకరించాల్సి ఉంది



# నేను ఎప్పటికీ నీ అభిమానినే

## :రానా బర్త్ డే సందర్భంగా సమంత...



టాలీవుడ్ స్టార్ రానా బర్త్ డే సందర్భంగా ప్రముఖులు ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. రామ్ చరణ్ మొదలుకుని ఇండస్ట్రీకి చెందిన ఎంతో మంది పుట్టిన రోజు శుభాకాంక్షలు చెబుతూ రానాతో తమకు ఉన్న అనుబంధం, ఆయనలోని గొప్ప విషయాలను సోషల్ మీడియా ద్వారా చెబుతూ వచ్చారు. నెట్టింట ఆ విషయాలు వైరల్ అవుతున్నాయి. ఎంతో మంది సెలబ్రిటీలు రానాకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసినా సమంత చేసిన సోషల్ మీడియా పోస్ట్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. రానాతో సమంతకు ఉన్న సన్నిహిత సంబంధాలను ఆమె పోస్ట్ చెప్పకనే చెబుతోంది. సమంత ఎమోషనల్ పోస్ట్! రానా బర్త్ డే సందర్భంగా సమంత... హ్యాపీ బర్త్‌డే మై డియర్ రానా, ఏ పని చేసినా నువ్వు 100% ఎఫర్ట్ పెట్టడం నాకు నచ్చుతుంది. నువ్వు శ్రమించే తత్వం నాలో ఎంతగానో స్ఫూర్తిని నింపింది. నేను ఏ పని చేసినా ఇంకా బాగా చేయాలి అని అది ప్రోత్సహిస్తుంది. నేను ఎప్పటికీ నీ అభిమానినే. దేవుడి ఆశీస్సులు నీకు ఉండాలని కోరుకుంటాను అంటూ పోస్ట్ చేసింది. సోషల్ మీడియాలో సమంత చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. రానా గురించి సమంతకు ఉన్న పాజిటివ్ ఓపీనియన్‌ను చూసి ఆశ్చర్యంగా ఉంది అంటూ కొందరు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.

# అమెరికాలో టికెట్ బుకింగ్స్ ఓపెన్..

## స్కైడైవ్ చేస్తూ 'గేమ్ ఛేంజర్' పోస్టర్ ప్రదర్శించిన అభిమాని



ఈరోజు నుంచి అమెరికాలో టికెట్ బుకింగ్స్ మొదలు ఈ నెల 21న అమెరికాలో మెగా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఈ ఈవెంట్‌కు చీఫ్ గెస్ట్‌గా దర్శకుడు సుకుమార్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ప్రముఖ దర్శకుడు శంకర్ తెరకెక్కించిన తాజా చిత్రం 'గేమ్ ఛేంజర్'. ఈ సినిమా మరో 25 రోజుల్లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో శనివారం నాడు అమెరికాలో టికెట్ బుకింగ్స్ మొదలయ్యాయి. ఈ క్రమంలో ఓ అభిమాని చరణ్‌పై ఉన్న అభిమానాన్ని తెలిపేందుకు స్కై డైవ్ చేశారు. 'నేటి నుంచే అమెరికాలో టికెట్ బుకింగ్స్ మొదలవుతున్నాయి' అని రాసున్న పోస్టర్‌ను ఎయిర్‌క్రాఫ్ట్ నుంచి జంప్ చేసి ప్రదర్శించారు. ఈ వీడియోను 'గేమ్ ఛేంజర్' టీమ్ షేర్ చేయడంతో నెట్టింట వైరల్ అవుతోంది. ఇక ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను మేకర్స్ అమెరికాలో నిర్వహిస్తున్నట్లు ఇటీవలే ప్రకటించారు. ఈ నెల 21న డల్లాస్‌లోని కర్టిస్ కల్‌వెల్ సెంటర్, 4999 నామన్ ఫారెస్ట్, గార్‌లాండ్ టీఎక్స్ 75040 వేదికగా ఈ మెగా ఈవెంట్ జరగనుంది. ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా డైరెక్టర్ సుకుమార్ వెళ్లనున్నారు. కాగా, ఈ మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 10న థియేటర్లలో సందడి చేయనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదలైన సినిమా టీజర్, పాటలు 'గేమ్ ఛేంజర్'పై బాగా హైప్ క్రియేట్ చేశాయి. ఇక 'గేమ్ ఛేంజర్'లో రామ్ చరణ్ రెండు పవర్‌ఫుల్ పాత్రల్లో మెప్పించనున్నారు. చెర్రీ సరసన బాలీవుడ్ ముద్దుగుమ్మ కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోంది. ఎస్ఎస్ తమన్ బాణీలు అందిస్తున్న ఈ మూవీని.. శ్రీవెంకటేశ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మిస్తున్నారు. తమిళ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ ఈ మూవీకి కథను అందించారు. ఎస్. జె సూర్య, శ్రీకాంత్, సునీల్, నవీన్ చంద్ర, అంజలి తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613